ప్రజాశక్తి
మంగళవారం 29 నవంబర్ 2022 5
శ్రీ సత్యసాయి

రైతులకు సున్నా వడ్డీ చెక్కును అందిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

రూ.26.86 కోట్ల సున్నా వడ్డీ

◆ ఇన్‌పుట్‌సబ్సిడీ రూ.1.43 కోట్లు ◆ కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి పంపిణీ కార్యక్రమం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం జిల్లాలోని రైతులకు 26.86 కోట్ల లబ్ధి చేకూరుందని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలియజేశారు. జిల్లా స్థాయి వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా వ్యవసాయ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ రమణారెడ్డి, కలెక్టర బసంత్‌కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోందని చెప్పారు. అందులో భాగంగా సున్నా వడ్డీ కింద రబీ 2020-21, ఖరీఫ్ 2021 సీజన్లో 1.30లక్షల మంది రైతులకు రూ.25.43కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన 1861 మంది రైతులకు రూ.1.43 కోట్లు విడుదల అయ్యాయన్నారు. 389 భరోసా కేంద్రాలకు ప్రభుత్వ భవనాలను జనవరి నెల ఆఖరిలోగా పూర్తి చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా 2.68లక్షల మంది రైతులకు రూ.308 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి , వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

అనంతలో ఎస్పీ కార్యాలయానికి మద్దతుదారులతో కలిసి ర్యాలీగా వెళ్తున్న వైసిపి నేత తోపుదుర్తి చందు

అనంతపురంలో ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనంతలో రాజకీయ రచ్చ

◆ టిడిపి, వైసిపి పోటాపోటీగా ప్రదర్శనలు

◆ ఎస్పీకి వినతిపత్రాలు అందజేత

◆ తెలుగుయువత నేతలపై లాఠీఛార్జి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాప్తాడులో మొదలైన రాజకీయ రచ్చ అనంతపురం నగరానికి తాకింది. సోమవారం ఉదయం నుంచి టిడిపి, వైసిపి రెండు గ్రూపులూ పోటాపోటీగా ప్రదర్శనలు చేపట్టాయి. దీంతో నగరంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సోషియల్ మీడియాలో మొదలైన మాటల యుద్ధం భౌతిక దాడులకు సిద్ధపడేంత వరకు చేరుకుంది. రెండు రోజుల క్రితం టిడిపి నాయకులు గంటాపురం జగ్గ రాప్తాడు వైసిపి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి కుటుంబ సభ్యుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో అతనిపై వైసిపి అనయాయులు దాడి చేసినట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి పరిటాల రవీంద్ర హత్యకేసులోని నిందితులు మొద్దుశీను అనుకుంటే చంద్రబాబు నాయుడుని చంపేసేవాడని, ఇకపై చంద్రబాబునాయుడు తనయుడు లోకేష్ తమ లక్ష్యమని సోషియల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగానే దుమారం రేపాయి. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం తెలుగుయువత ఆధ్వర్యంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. వారిని పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. వీటన్నింటిపైనా టిడిపి నాయకులు రాష్ట్ర నాయకులు పట్టాభి, మాజీ మంత్రి పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికె.పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి తదితరులు ర్యాలీగా వచ్చి ఎస్పీ ఫక్కీరప్పకు వినతిపత్రం అందజేశారు. చంద్రబాబునాయుడిపై వ్యాఖ్యలు చేసిన చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాష్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి పోటీగా వైసిపినూ నగరంలో ప్రదర్శన చేపట్టింది. టిడిపి నాయకులే అనవసరంగా రెచ్చగొడుతున్నారంటూ విమర్శలు చేస్తున్నారు. వీరు కూడా జిల్లా ఎస్పీ ఫక్కీరప్పను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇద్దరూ పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టడంతో రాజకీయ వేడి రాజుకుంది. నాయకుల ఇళ్ల వద్ద కూడా ఆయా పార్టీల నాయకులు చేరుకున్నారు. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న తరుణంలో నాయకులను సమన్వయం చేయడానికి పోలీసులు అనేక ఇబ్బందులు పడ్డారు. తెలుగుయువత నాయకులను అదుపు చేసే క్రమంలో లాఠీఛార్జీ సైతం చేశారు.

మాటల యుద్ధం కాస్త...భౌతిక దాడుల వరకు...

జాకీ పరిశ్రమ తరలిపోవడంపై మాటలతో ప్రారంభమైన యుద్ధం భౌతిక దాడులకు దారితీస్తున్నాయి. దీంతో రాప్తాడులో రాజకీయాలు తీవ్ర ఆందోళనకరమైన పరిస్థితులకు చేరుతున్నాయి. పోటాపోటీగా టిడిపి, వైసిపి నాయకులు విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ముందు నుంచి రాప్తాడు ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉంది. ఇటీవలి కాలంలోనే కాస్త ప్రశాంత వాతావరణం నెలకొంది. అయితే ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు తిరిగి ఉద్రిక్తత పరిస్థితులు మొదలయ్యాయా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పూలేకు నివాళి అర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు, జెడ్పీ ఛైర్‌పర్సన్

పూలే ఆశయాలు ఆదర్శనీయం

వర్థంతి కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఎంతో ఆదర్శమైనవని, వాటిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు కలెక్టరేట్‌లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు మందిరంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లా వ్యవసాయ అడ్వైజర్ కమిటీ ఛైర్మన్ రమణారెడ్డి తదితరులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచి, అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను స్థాపించిన మహనీయుడు పూలే అన్నారు. భారతదేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిని స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావుపూలే అన్నారు.

ఢిల్లీ రైతుల పోరాట స్ఫూర్తితో ఉద్యమం

విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు

సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు

హిందూపురం : నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు చేపట్టిన ఉద్యమ స్ఫూర్తితో రైతులు ఉద్యమించాలని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు పిలుపునిచ్చారు. సోమవారం ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీ రైతు ఉద్యమ విజయోత్సవ వార్షికోత్సవ ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకుఅనంతపురం జిల్లా కార్యదర్శి రంగనాయకులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅథితులులగా విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిరీష్, రాష్ట్ర కార్యదర్శి నాగముత్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఢిల్లీ రైతు ఉద్యమం విజయాత్సవస్ఫూర్తితో రైతుకు పండించిన పంటకు కనీస మద్దతు ధర, వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే విధానానంపై రైతులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు సంఘ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమయానుగుణంగా బస్సులు నడపాలి

హిందూపురం : విద్యార్థుల పాఠశాల, కళాశాలల సమయాలకు అనుగుణంగా ఆర్‌టిసి బస్సు సర్వీసులను నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హిందూపురం ఆర్టీసీ డిపో వద్ద ఆందోళన చేసి, ఆర్‌టిసి అదికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు హిందూపురం రూరల్ మండలం చౌళూరు, సంతేబిందనూరు, గోలాపురం, అప్పులకుంట గ్రామాల నుండి చదువుకోవడానికి పాఠశాలలకు, కళాశాలలకు దాదాపుగా 90మందికి పైగా విద్యార్థులు వస్తున్నారన్నారు. వీరందరు ఆర్టీసీ బస్సు పాసులు తీసుకొని ప్రయాణం చేస్తున్నారన్నారు. అయితే ఈ మధ్యకాలంలో వీరికి సరైన సమయానికి ఆర్‌టిసి బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థుల పాఠశాల, కళాశాల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బడి బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షకుమార్, భగత్, చిన్న, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి దురాగతాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్ : వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్న దురాగతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు నరకయాతన పడుతున్నారన్నారు. ఓటు వేసిన ప్రజలు తమకు 'ఇదేం ఖర్మ' అంటూ భావిస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి అధినేత చంద్రబాబు 'ఇదేం ఖర్మ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కావున నాయకులంతా ఒకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఓబిరెడ్డి, కమతం కాటమయ్య, కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి, పోతుకుంట అక్కన్న, కమతం కాటమయ్య, మేకల రామాంజనేయులు, సాహెబ్పీ, నారాయణరెడ్డి, జనార్ధన్, పతకమూరి కుంచపు రాము, కేశవరెడ్డి, కరణం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి చందూను జిల్లా బహిష్కరణ చేయాలి

మాజీమంత్రి పరిటాలసునీత, టిడిపి జిల్లా అధ్యక్షుడు బికె

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

టిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చందును అరెస్టు చేయడంతోపాటు జిల్లా బహిష్కరణ చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు బీకే పార్థసారధి డిమాండ్ చేశారు. సోమవారం ధర్మవరం సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న ఘంటాపురం జగ్గను టిడిపి నాయకులు పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌పై తోపుదుర్తి చందు నీచంగా మాట్లాడితే స్పందించిన టిడిపి నేత ఘంటాపురం జగ్గ విలేకరుల సమావేశం పెట్టి ఖండించారన్నారు. దీంతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుల మాటలు విని ధర్మవరం నియోజకవర్గంలో పోలీసులు లేనట్లు రామగిరి సీఐ ఘంటాపురానికి అర్ధరాత్రి వెళ్లి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. జగ్గ మీద చూపించిన ఉత్సాహం.. తాము అనుకుని ఉంటే ఆరోజే చంద్రబాబును కూడా మొద్దుశీనుతో చంపించేవారమని మాట్లాడిన తోపుదుర్తి చందుపై ఎందుకు చూపలేదని నిలదీశారు. ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే పరిటాల రవిని చంపింది కూడా వీరేనేమో అనే అనుమానం వస్తోందన్నారు. మీరు చేసిన తప్పులన్నీ బయటకు వస్తాయోమేననే భయంతోనే ఓంప్రకాష్‌ను అడ్డం పెట్టుకుని మొదుశీనును చంపారని ఆరోపించారు. అంతేగాకుండా సీకేపల్లిలో శనివారం అర్ధరాత్రి వైసిపి గూండాలు పోలీసుల సాక్షిగా బీభత్సం చేశారన్నారు. తోపుదుర్తి చందును అరెస్టు చేయడంతోపాటు జిల్లా బహిష్కరణ చేయాలని ఎస్పీకి వినతిపత్రం అందజేశామన్నారు. అదేవిధంగా రామగిరి సీఐ, ఎస్ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో డీఐజీని సైతం కలుస్తామన్నారు. పరామర్శించిన వారిలో మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, నాయకులు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి, బండారు శ్రావణిశ్రీ, తదితరులు ఉన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి పరిటాల సునీత

విద్యావైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్య వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను వైసిపి నాయకులు బండి వీరనారప్ప ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, నాయకులు మాట్లాడుతూ నేడు సైన్స్ కొత్తపుంతలు తొక్కుతూ రోబోటిక్స్ వైపు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, కృత్రిమ మేథస్సు వైపు అన్నిరంగాల్లో పరుగులు పెండుతోందన్నారు. ఈ విషయాలను విద్యార్థులు గమనించి ఎప్పటికప్పుడు మారుతున్న సమాణానికి అనుగుణంగా ఆలోచన ధోరణలు మార్చుకుని భవిష్యత్ సమాజానికి, భారతావనికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడిమర్రి శ్రీరాములు, ఉపాధ్యాయులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల నమూనాలను తిలకిస్తున్న నాయకులు, ప్రజలు

ఫ్యాక్షన్‌ను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు

ఎంపి గోరంట్ల మాధవ్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో ఫ్యాక్షన్ కు దారి తీసే మాటలను మాట్లాడరాదని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పుట్టపర్తిలోనిసాయి ఆరామంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఫ్యాక్షన్ ను రెచ్చగొట్టేలా ఎవరు మాట్లాడొద్దని కోరుతున్నానని అన్నారు. వైసిపి ప్రభుత్వం శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తల్లి గురించి టిడిపి నాయకుడు జగ్గ నీచంగా మాట్లాడితే అలాంటి మాటలను సాటి మహిళ గా ఖండించాల్సిన మాజీ మంత్రి పరిటాల సునీత జగ్గాను వెనుకేసుకు రావడం శోచనీయమన్నారు. తోపుదుర్తి చందు ఎటువంటి వ్యాఖ్యలు చేసినా అది కూడా ఆక్షేపనీయమేనని అన్నారు. అలా చేసి ఉంటే వారి కుటుంబ సభ్యులే ఆయనను మందలిస్తారని భావిస్తున్నానన్నారు. ఈ పరిస్థితుల్లో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటిపై కొందరు టిడిపి గుండాలు దాడికి వెళ్లడం హేయమైన చర్య అని అన్నారు. ఈ క్రమంలో ఆత్మ రక్షణ కోసం ఎదురుదాడులు చేస్తే, ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందో తెలియదా అని ప్రశ్నించారు. పరిటాల కుటుంబ సభ్యులు ఫ్యాక్షన్ కు దూరంగా బతుకుతున్నామని చెప్పడం కాదని ఎదుటివారి ఇళ్ల మీదకు దాడులకు వెళుతున్న వారిని కట్టడి చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్పీని కలిసేందుకు బీసీ నాయకుల మీద నమ్మకం లేకనే కమ్మ సామాజికవర్గానికి చెందిన పట్టాభిని ఇక్కడికి పిలిపించుకున్నారా అని ప్రశ్నించారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపి గోరంట్ల మాధవ్

వీడియో కాన్ఫరెన్స్ పేరుతో కాలక్షేపం

అధికారుల పిచ్చాపాటికబ్బుర్లు.. ఇబ్బందులు పడ్డ జనం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వం ఒకే సమయంలో వైద్యాధికారులకు, వైద్య సిబ్బందితో పాటు గ్రామ వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు విడియో కాన్ఫరెన్సును సోమవారం ఉదయం ఏర్పాటు చేశారు. మొదట వచ్చిన వైద్యాదికారులు, వైద్య సిబ్బంది మండల రెవెన్యూ కార్యాలయంలో ఉన్నారు. అయితే వారికి అప్పటికీ విడియో కాన్ఫరెన్స్ ప్రారంభం కాలేదు. అదే సమయంలో విడియో కాన్ఫరెన్స్ కోసం వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కార్యలయం బయట వేచి ఉన్నారు. వీరితో పాటు మండల వ్యాప్తంగా డాక్టర్ వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్ర వైద్యాధికారిణిలు కె బసవనహళ్లి వైద్యాదికారిణి సంతకం కోసం వచ్చారు. వారందరు సోమవారం అనంతపురంలో జరిగే కౌన్సిలింగ్‌కు వైద్యాదికారిణి చేసిన సంతకాలతో కూడిన దరఖాస్తులను సమర్పించాల్సి ఉంది. గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్ర వైద్యాధికారిణిలు సంతకాలు చేయమని అడిగినప్పటికి కాన్ఫరెన్స్ పేరుతో వైద్యాధికారిణి కాలక్షేపం చేశారే తప్ప సకాలంలో సంతకాలు పెట్టలేదు. చివరికి 11.30గంటల సమయంలో సంతకాలు పెట్టడడంతో వారందరు వాటిని తీసుకుని అనంతపురం వెళ్లారు.

కార్యాలయంలో బయట కబుర్లు చెప్పుకుంటున్న సిహెచ్‌ఓలు

ప్రజాశక్తి
www.prajasakti.com

బాధిత కుటుంబానికి పరామర్శ

బత్తలపల్లి : మండలంలోని పోట్లమర్రి గ్రామంలో విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో ఇళ్లు కాలిపోయిన బాధిత కుటుంబాన్ని మండల అధికారులు సోమవారం పరామర్శించారు. ఆదివారం విద్యుత్ షార్టుసర్క్యూట్ కారణంగా గ్రామానికి చెందిన బుర్రా ముత్యాలప్ప ఇళ్లు కాలిపోయి సుమారు రూ.3లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఒ సాయి మనోహర్ గ్రామానికి చేరుకుని దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. అనంతరం 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ రవికాంత్‌రెడ్డి, వైసిపి నాయకులు హనుమంతురెడ్డి, వెంకటరెడ్డి, ఈడిగ కాకప్పి, మాజీ జెడ్పీటీసీ అక్కిం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావేదిక

బత్తలపల్లి : మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో 2020 నుంచి 2022 వరకూ ఉపాధి హామీ పథకం కింద జరిగిన వివిధ పనులపై మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజావేదిక బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఒ సాయిమనోహర్ తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో జరిగిన వివిధ పనులపై ఈనెల 18వ తేదీ నుంచి 27వ తేదీ వరకు సామాజిక తనిఖీలు, గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. అక్కడ గుర్తించిన అంశాలపైన ప్రజాప్రతినిధులతో ప్రజావేదిక బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఈ సమాశంలో ఎపిఒలు శ్రీనివాసరెడ్డి, ఆదెప్ప, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

టిడిపి బిసి సాధికారసమితి రాష్ట్రసభ్యులుగా ప్రకాశరావు

ధర్మవరం టౌన్ : టిడిపి రాష్ట్ర బిసి (కటిక) సాధికార సమితి సభ్యునిగా ధర్మవరానికి చెందిన కెహెచ్ ప్రకాశరావును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకాశరావు పార్టీ ఆవిర్భావం నుంచి పని చేశారు. ఈనేపథ్యంలో ఆయన్ను రాష్ట్ర కమిటీలో సభ్యునిగా నియమించినందుకు స్థానిక టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన టిడిపి అధినేత చంద్రబాబు, అధ్యకుడు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి పరిటాల సునీత, జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పేదల కడుపు నింపుతున్నాం : టిడిపి

ధర్మవరంటౌన్ : పేదల కడుపు నిండా భోజనం పెట్టే ఘనత టిడిపికే సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు బెంగుళూర్‌కు చెందిన పరిటాల అభిమాని చంద్రగౌడ్ సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి పేదవాడు కడుపు నిండా తినడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాడన్నారు. టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్ల ద్వారా ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేసేవారన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని తిరిగి అన్నక్యాంటీన్లను ప్రారంభించి పేదలకు కడుపునిండా భోజనం పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్‌చౌదరి, పరిశే సుధాకర్, భీమనేని ప్రసాద్‌నాయుడు, చీమల రామాంజి, మారుతీస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో వికెఎన్ఎస్ విద్యార్థి ప్రతిభ

ధర్మవరంటౌన్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 25న జరిగిన జిల్లాసాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వంశీకృష్ణ నోబుల్ స్కూల్ కరస్పాండెంట్ బీరే వంశీకృష్ణ తెలిపారు. పాఠశాలలో 9వతరగతి చదువుతున్న నిఖిల్ తేజ్‌కుమార్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. దీంతో సోమవారం పాఠశాలలో విద్యార్థిని పాఠశాల ఛైర్మన్ గోపాలకృష్ణ, కరస్పాండెంట్ రేవంత్, మాదవి, పిఇటి చెన్నకేశవులు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు దుప్పట్లు అందజేత

తలుపుల : మండల కేంద్రంలో బీసీ బాలల వసతిగృహంలోని విద్యార్థులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ భాస్కర్, అటెండర్ ప్రశాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ జీవనోపాధి ఉత్తమం

కదిరి టౌన్ : నాటు సారా తయారీ కాకుండా ప్రత్యామ్నాయ జీవనోపాధితో గౌరవంగా సమాజంలో జీవించవచ్చునని సెబ్ ఇన్స్‌పెక్టర్ రామ్మోహన్ అన్నారు. పట్టణంలోని డిసిబిసి కార్యాలయంలో కదిరి, నల్లచెరువు, ముదిగుబ్బ, నల్లమాడ మండలాలకు చెందిన నాటు సారా తయారీ దారుల కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెబ్ ఇన్స్‌పెక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ నాటుసారా కేసుల్లో పట్టుబడిన వారు తిరిగి వాటి జోలికి వెళ్లకుండా ఉండేందుకు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం నాటు సారా జోలికి తిరిగి వెళ్ళబోమని ప్రతిజ్ఞ చేయించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎంపిటిసి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న పూల శ్రీనివాసరెడ్డి

కదిరి టౌన్ : బాధిత కుటుంబాన్ని సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి సోమవారం పరామర్శించారు. నల్ల చెరువు మండలం పోలే వాండ్ల పల్లి, కొత్త పల్లి ఎంపిటిసి మాధవి లత భర్త రాజశేఖర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. ఈ నేపథ్యంలో పూల శ్రీనివాసరెడ్డి సోమవారం నల్లచెరువు మండలం పోలేవాండ్లపల్లిలోని ఎంపిటిసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణు వర్దన్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజి వాల్మీకి, వినయ్, పూల ప్రకాష్, పూల సురేంద్ర రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభం

మడకశిర : మడకశిర ఆర్టీసీ డిపోకు నూతనంగా మంజూరైన రెండు ఆర్టీసీ అద్దె బస్సు సర్వీసులను ఆర్టీసీ రీజనల్ చైర్మన్ మంజుల, ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సత్యసాయి జిల్లా రీజినల్ మేనేజర్ మధుసూదన్, స్థానిక డిపో మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర ఆర్టీసీ డిపోను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం డిపోలో బస్సులు మరిన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.. మడకశిర డిపోలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయు నాయకులు వినతిపత్రం సమర్పించారు.

నైపుణ్యంతో ఉద్యోగావకాశాలు

హిందూపురం : విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యం కలిగి ఉంటే ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కళాశాలలో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో వారం రోజుల పాటు నిర్వహించే నైపుణ్యంపై శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతు చదువుతో పాటు ఎదో ఒక రంగంలో నైపుణ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమలమ్మ, యశోదరాణి, ప్రకాష్ రావు, పార్వతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్వెటర్లు పంపిణీ

గాండ్లపెంట : కదిరికి చెందిన జమాత్. ఇస్లామిక్. హిందూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులకు సోమవారం స్వెటర్లు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. జమాత్ ఇస్లామిక్ హిందూ సభ్యులు అర్షద్ అలీ ఖాన్, అబ్దుల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు పాఠశాలలకు రావాలంటే చలితో ఇబ్బందులు పడుతున్నారని ఈ నేపథ్యంలో తమవంతుగా 150 విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు

బాధితులకు అండగా ఉంటాం

కదిరి టౌన్ : కదిరిలో రూరల్ కుమ్మరవాండ్లపల్లికి చెందిన బాధితులకు అండగా ఉంటామని అభిజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షులు, వైసిపి నాయకులు, వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బాధితులకు తమ సొంత నిధులతో ఇల్లు నిర్మించి ఇస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పేదలకు చెందిన ఇండ్లు కూల్చివేయడం బాధాకరమని అన్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చామని అందులో భాగంగా నష్టపోయిన పేదలకు పార్టీలకు అతీతంగా తన సొంత నిధులతో నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు.

అర్హులందరికీ భూ పంపిణీ చేయాలి : వ్యకాసం

ధర్నాలో పాల్గొన్న నాయకులు, సాగురైతులు

ప్రజాశక్తి -పెనుకొండ

అర్హత కలిగిన ప్రతి పేదవాడికి భూ పంపిణీ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వ్యకాసం ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ రొద్దం, పెనుకొండ, సోమందేపల్లి మండలాల్లోని కోగిర, గొల్లపల్లి, పందిపర్తి రెవెన్యూ గ్రామాల పరిధిలో దాదాపు 500 మంది భూమిలేని నిరుపేదలు ఉన్నారన్నారు. వీరు 2వేల ఎకరాల వరకు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారని వీరందరికీ సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామాల వారిగా సమస్యలతో కూడిన వినతి పత్రాలను సబ్ కలెక్టర్ కె. కార్తీక్‌కు సమర్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అసైన్మెంట్ చట్టం ప్రకారం భూ పంపిణీ చేయడానికి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగాధర్, సోమందేపల్లి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప, సోమందేపల్లి సిఐటియు నాయకులు కొండా వెంకటేశులు, సాగుదారులు కిష్టప్ప, నరసింహులు, నారాయణ, యశోదమ్మ, గంగాదేవి, సరోజమ్మ, జయంతి, రామాంజనమ్మ, రాజు, బైలాంజనేయులు, బాబు తదితరులతో పాటు 200 మంది సాగుదారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై నిరసన

ప్రజాశక్తి - నల్లమాడ

గ్రామ పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం నాయకులు కార్మికులతో కలిసి సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోవిందు మాట్లాడుతూ నల్లమాడ గ్రామ పంచాయితీకి చెందిన స్వచ్ఛభారత్ కార్మికులను విధుల నుండి తొలగించడం అన్యాయమన్నారు. చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న కార్మికులను విధుల నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. కనీస వేతనం రూ. 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలన్నారు. సబ్బులు, దుస్తులు, పాదరక్షలు, బ్లౌజులు, తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో రామచంద్రారెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆదెమ్మ, లక్ష్మీ నరసమ్మ, రాజమ్మ, శ్రీనివాసులు, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ హక్కులను కాపాడండి

పుట్టపర్తి రూరల్ : రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వాటిని వైసిపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా ముస్లిం నాయకులు విమర్శించారు. ఈమేరకు వారు సోమవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ బసంత్ కుమార్‌కు అందజేశారు. అంతకుమునుపు కలెక్టర్ కార్యాలయం ముందు ముస్లిం నాయకులు మాట్లాడుతూ. ముస్లిం మైనార్టీలపై రాష్ట్రంలో రోజురోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ఇటీవల సత్యసాయి జిల్లా కదిరి, ధర్మవరం, తదితర ప్రాంతాల్లో పలు సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. చట్టసభలలోకి, సిఎం క్యాంపు కార్యాలయంలోకి బురకాలు తీసివేసి వెళ్లమనడం పోలీసులకు ఎంతవరకు సమంజసమని అన్నారు. మత పరమైన విషయాలలో జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు పుట్టపర్తి మహమ్మద్ రఫీ, మల్లాపల్లి ఫిరోజ్, గోరంట్ల అజంతుల్లా, సయ్యద్ బాషా, షమీవుల్లా, ఎఎం. బాషా, చిన్న కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

పరిగి : అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ, లాక్ జంప్ పోటీలలో పరిగి కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఒ సువర్ణమ్మ తెలిపారు. పాఠశాలకు చెందిన మానస, భవ్య, శశికళ అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. అంతేకాకుండా కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ చిన్న కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి 2022 కౌశల్ క్విజ్ పోర్టల్‌లో భాగంగా నిర్వహించిన జనరల్ థీమ్‌లో మహేశ్వరి అనే విద్యార్థి ప్రతిభ కనబరిచే ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారన్నారు.

కనగానపల్లి : మండల పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రవికిరణ్, పీడీ మాధవ తెలిపారు. మాట్లాడుతూ గతవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అండర్-19 క్రీడాకారులు ఎంపిక జరిగాయి. ఇందులో కనగానపల్లి ఎపి.మోడల్ స్కూల్ విద్యార్థినులు కబడ్డీలో జాహ్నవి, కోకో పోటీలకు కోమల, అనూష, నాగమణి, త్రోబాల్ పోటీలకు పూజిత, అంజలి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

హిందూపురం : చెన్నైలోని ట్రేడ్‌ఫేర్ సెంటర్‌లో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి సిప్ అబాకస్ పోటీల్లో హిందూపురం విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు స్థానిక అబాకస్ అకాడమి డైరెక్టర్ మాలతి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 4200 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో హిందూపురం సిప్ అబాకస్ నుంచి 46 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు మంచి ప్రతి కనబర్చి అకాడమి డైరెక్టర్ దినేష్ విక్టర్ చేతుల మీదుగా మెమోంటోలు, ప్రశంస పత్రాలు అందుకున్నట్లు తెలిపారు.

లేపాక్షి : మండలం పరిధిలోని కేజీబీవీ విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఒ నీలిమ తెలిపారు. అనంతపురంలోని బాయ్స్ గవర్నమెంట్ హై స్కూల్‌లో 22వ తేదీన జరిగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు వైష్ణవి, విద్య, అంజలి ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ప్రతిభా విద్యార్థులను ఎస్ఒతో పాటు పిఇటి శ్రీవాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగదు

విలేకరుల సమావేశంలో తనకల్లు టిడిపి నాయకులు

తనకల్లు : తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చంద్రబాబునాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని టిడిపి నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికార అహంకారంతో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే అమితుమీ తేల్చుకోవడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. పోలీసులు తమ తీరు మార్చుకోకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించి వారికి తగిన గుణపాఠం చెబుతామని అనానరు. ఈసమావేశంలో టిడిపి నాయకులు, మహబూబ్‌బాషా, సోపాళ్యం నాగభూషణ, పిజి మల్లికార్జున, శ్రీధర్ రెడ్డి, రవి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్ ని విమర్శించే అర్హత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులకు లేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబుకు తోపుదుర్తి సోదరులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు,లోకేష్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాధవ నాయుడు, సూర్యనారాయణ, శ్రీరాములు, ప్రసాద్, నరసింహులు, మంజు, త్రివేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్ నరహరి. తెలుగు మహిళ అధ్యక్షులు సుబ్బరత్నమ్మ, నాయకులు నరసింహులు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

బత్తలపల్లి : అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను భార్య కడతేర్చినట్లు సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఎస్ఐ శ్రీహర్ష తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భార్యాభర్తలు అనిత, రాజ్‌కుమార్ (28) మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో కాపురం ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే అదేకాలనీలో ఉంటున్న ఐచర్ డ్రైవర్ మోహన్ అనే యువకుడితో అనిత అక్రమ సంబంధం ఏర్పరుచుకుంది. ఈ విషయం భర్తకు తెలిసి గొడవలు జరిగేవి. ఈనేపథ్యంలో నవంబర్ 7వ తేదీ రాజ్‌కుమార్ తాగి ఇంటికి వచ్చి నిద్రపోయాడు. దీంతో ముందుగా రచించుకున్న పతకం ప్రకారం అనిత తన ప్రియుడు మోహన్‌కు ఫోన్ చేసి పిలిపించి నిద్రమత్తులో ఉన్న రాజ్‌కుమార్ తలపై సుత్తితో బాదారు. దీంతో అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో ఇంకా బతికి ఉన్నాడేమో అన్న భయంతో మరోసారి గుండెపై, మర్మాంగంపై బాదారు. అనంతరం మోహన్ తాను నడుపుతున్న ఐచర్ వాహనంలో అర్ధరాత్రి 12గటల సమయంలో దుప్పటిలో చుట్టికుని చెన్నేకొత్తపల్లి దాటిన తర్వాత హంద్రీనీవా కాలువ బ్రిడ్జి వద్ద కాలువలో పడేశారు. అనంతరం ఐచర్ వాహనాన్ని బత్తలపల్లికి తీసుకొచ్చి ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ వద్ద ఉంచాడు. రక్తపు మరకలు ఏంటని మరో డ్రైవర్ ప్రశ్నించగా గొర్రెల లోడుకు వెళ్లగా అక్కడ అయిందని చెప్పి వెళ్లిపోయాడు. ఈనేపథ్యంలో ఏమీ తెలియనట్లు భార్య అనిత అక్టోబర్ 9న తన భర్త రాజుక్‌కుమార్(28) 7వ తేదీ చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈనేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు వివిధ కోణాల్లో విచారణ చేపట్టాడు. విషయం తెలుసుకున్న అనిత, ప్రియుడు మోహన్ విఆర్ఒ వద్దకు వెళ్లి లొంగిపోయారన్నారు. విఆర్ఒ విషయాన్ని పోలీసులకు తెలపగా అదుపులోకి తీసుకుని విచారించగా హత్య వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బంది నాగరాజు, విను, జనార్ధన్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్లు అప్పగింత

పుట్టపర్తి రూరల్ : జిల్లా వ్యాప్తంగా చోరీకి గురయిన సెల్‌ఫోన్లకు సంబందించి బాధితుల ఫిర్యాదు మేరకు రికవరీ చేసిన ఫోన్లను సోమవారం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 50 సెల్‌ఫోన్లను అందజేశారు. అందులో భాగంగా సోమవారం 16 ఫోన్లను బాధితులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. వాటి విలువ సుమారు రూ. 2 లక్షల వరకు ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెవి. రామకృష్ణప్రసాద్, బిసి ఆర్‌బి సిఐ సుబ్బారావు, టెక్నికల్ ఆర్ఎస్ఐ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో చట్టం కింద కేసు నమోదు

సోమందేపల్లి : మండల పరిధిలోని నాగినేని చెరువు తాండ గ్రామానికి చెందిన మైనర్ బాలికను మోసం చేసిన కేసులో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని నల్లగొండ రాయన పల్లి కి చెందిన ప్రదీప్ అనే యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి మోసం చేశాడని చెప్పారు. ఆమెను శారీరకంగా అనుభవించి మరొక మహిళతో వివాహం చేసుకోవడానికి సిద్ధం కావటంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు పోక్సో ,అట్రాసిటీ చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. నిందితుడినికోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధికారులు వెళ్లిపోవాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

'తిమ్మమ్మ' ఆలయాన్ని ఇవ్వం

అధికారులకు తేల్చి చెప్పిన గూటిబైలు గ్రామస్తులు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఉన్న తిమ్మమ్మ ఆలయాన్ని దేవాదాయ శాఖకు ఇచ్చేది లేదంటూ ఆ గ్రామస్తులు స్పష్టం చేశారు. నంబులపూలకుంట మండల పరిధిలోని గూటిబైలు గ్రామంలో తిమ్మమ్మ మర్రిమాను వద్ద తిమ్మమ్మ ఆలయం ఉంది. ఇటీవల ఈ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం నాడు ఆ శాఖ అధికారులు ఆ గ్రామం వద్దకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచి విష్ణుమూర్తి, గ్రామస్తులు నిరసన తెలిపారు. అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ నినాదాలు చేశారు. తమ కులదైవంగా భావించి, నిత్యం పూజులు నిర్వహించే ఆలయాన్ని దేవాదాయ శాఖకు ఇచ్చేది లేదంటూ తెగేసి చెప్పారు. అధికారులు ఎలాంటి ముందుస్తు సమాచారం ఇవ్వకుండా ఆలయ స్వాధీనానికి రావడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాయల్ పీపుల్ ఫ్రంట్ వ్యవస్థాపకులు తిరుమల శెట్టి రెడ్డిశేఖర్ రాయల్, తనకల్లు మండల అధ్యక్షులు దేసుగారి బాలాజీ, తలుపుల మండల కన్వీనర్ అన్నం జయవర్ధన్, ఎన్పీ.కుంట మండల కన్వీనర్ మహేశ్వర, ఎర్రంశెట్టి రమేష్ బాబు, నందిశెట్టి బాబు పాల్గొన్నారు.

మహిళలపై వివక్ష తగదు

రొద్దం : సమాజంలో మహిళలపై వివక్షత చూపరాదని వక్తలు కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, తహశీల్దార్ అనంతచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళి

పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న పరిటాల శ్రీరామ్

బుక్కపట్నంలో పూలే చిత్రపటం వద్ద నాయకులు

హిందూపురం : మహాత్మా జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సోమవారం పట్టణంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డిఎన్ ఇంద్రజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు సుగూరు వద్ద ఉన్నా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా టిడిపి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో పార్టీ కార్యలయం వద్ద పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు మారుతీరెడ్డి, రోషన్, అయూబ్, మల్లికార్జున, రహమత్‌బీ, వైసిపి నాయకులు మార్కెట్ చాంద్‌బాషా, ఖలీల్, రమణ, లతీఫ్ సేట్, శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, ఉప్పర మారుతి, రమేష్, కిరికెర పంచాయతీ అధ్యక్షులు వడ్డే నరసింహులు తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆదర్యంలో జరిగిన కార్యక్రమంలో రమేష్ కుమార్, అమర్నాథ్, రాఘవేంద్ర, దుర్గానవీన్, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : సామాజిక విప్లకారుడు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే అని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ కొనియాడారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పలు రాజకీయ పార్టీల నాయకులు, బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు స్థానిక కాలేజ్ సర్కిల్‌లో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, పురుషోత్తంగౌడ్, పెద్దన్న, నాగూరుహుస్సేన్, భీమనేని ప్రసాద్‌నాయుడు, దేవరకొండ రామకృష్ణ, కాలపురుష, గరుగువెంగప్ప, ఆంబటి సనత్, చిగిచెర్ల రాఘవరెడ్డి, గోసల శ్రీరాములు, పల్లపు శివశంకర్, మారుతీస్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, గొట్లూరు చంద్ర, రాము, గంధమనేని నారాయణస్వామి, నబీ రసూల్, పల్లా గోపాల్, చిలకం సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పుట్టపర్తి రూరల్ : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని కలెక్టర్ బసంత కుమార్ పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావు పూలే 132 వ వర్ధంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా వ్యవసాయ అడ్వైజర్ కమిటీ చైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచి అందరికీ చదువు ఎంతో అవసరమని చెప్పిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని సిపిఐ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి అంజి, బిసి హక్కుల పోరాట సమితి పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షులు షబ్బీర్, సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పూల శ్రీనివాసులు, నాయకులు చలపతి రాము, రామాంజులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే అని సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్‌బాషా, జంగం వెంకటరాముడు, సామకోటి ఈశ్వరయ్య, బేకరీ నాయుడు , నారాయణ స్వామి, రవి, గొర్లకృష్ణ, తెలుగు యువత నాయకులు సుధీర్, జెసిపి చంద్ర, మంజునాథ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు షేక్ బాబ్జాన్, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి : పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సామాజిక సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అమరాపురం బస్టాండులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెచ్చులూడిన ఐసిడిఎస్ కార్యాలయ భవనం

తలుపులు లేని మరుగుదొడ్లు

ప్రమాదకర స్థితిలో ఐసిడిఎస్ కార్యాలయ భవనం

ప్రజాశక్తి మడకశిర రూరల్

పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయ భవనం ప్రమాదకర స్థితికి చేరింది. పాత భవనం కావడంతో పెచ్చులు ఊడి పడుతున్నాయని సిబ్బంది భయపడుతున్నారు. కార్యాలయంలో సిడిపిఒతో పాటు నలుగురు సూపర్వైజర్లు, ఒక టైపిస్టు, ఇద్దరు అటెండర్లు, ఒక కో ఆర్డినేటర్ పనిచేస్తుంటారు. పాత భవనం కావటంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది భయాందోళన మధ్య విధులు నిర్వర్తిస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలో 438 దాకా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు దాదాపు 808 మంది దాకా పనిచేస్తున్నారు. వారానికి రెండు మూడు రోజులు కనీసం ఏదో ఒక సమస్యపై ఐసిడిఎస్ కార్యాలయంలో సమావేశాలు జరుగుతుంటాయి. ఈ సమావేశాల్లో భయంభయంతోనే జరుపుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా కార్యాలయంలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉనానయి. అక్కడ కనీసం నీటి సౌకర్యం కూడా లేదు. మరుగుదొడ్లకు తలుపులు కూడా లేకపోవటంతో అక్కడికి వచ్చిన వారు కాలకృత్యాలు తీర్చుకోవటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఐసిడిఎస్ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఐసిడిఎస్ కార్యాలయ భవనానికి మరమ్మతులు చేయించాలని. అక్కడ కనీస సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరుతున్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ఓబుళదేవరచెరువు : మండలంలోని ఎం.కొత్తపల్లి బండపై ఉన్న అయ్యప్పస్వామి ఆలయం ఆవరణలో మార్గశిరమాసం తొలి సోమవారం సందర్భంగా కర్ల సుమంత్ తన తండ్రి కర్ల సుధాకర్ జ్ఞాపకర్థం 265 మంది అయ్యప్ప మాలాధారులకు భోజన సౌకర్యం కల్పించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ప్రతి ఏటా నవంబర్ 28న తన తండ్రి కర్ల సుధాకర్ జయంతి సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు కర్ల సుమంత్ తెలిపారు.

ఉద్యోగుల్లో కన్పించని సమయపాలన

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. వీరు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుకారుస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయ సిబ్బంది సోమవారం ఉదయం 10 గంటలు దాటినా విధులకు హాజరుకాలేదని వివిధ పనుల నిమిత్తం సచివాలయం వద్దకు వచ్చిన ప్రజలు వాపోయారు. ఇక మండల కేంద్రంలోని నాలుగవ సచివాలయం ఉదయం 10 : 20 గంటలు అయినా కనీసం తలుపులు కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. సచివాలయ సిబ్బంది సమయానికి రారని వచ్చిన సిబ్బంది కూడా బయోమెట్రిక్ వేసి వెంటనే ఫీల్డ్ పేరుతో బయటకు వెళ్ళిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సచివాలయంలో మూడు గంటల తర్వాత స్పందన కార్యక్రమం ఉంటుంది. అయినా ప్రజలెవరు ఈ స్పందనలో అర్జీలు ఇవ్వకుండా సబ్ కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాల్లో సోమవారం జరిగే స్పందనకు హాజరవుతున్నారు. దీని కారణం సచివాలయంలో ఇచ్చిన అర్జీలకు ఎటువంటి పరిష్కారం లభించదని ప్రజలు భావిస్తున్నారు.

కన్పించని అధికారుల పర్యవేక్షణ : సచివాలయ సిబ్బంది విధులపై పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ కార్యదర్శి, మండల ఉన్నతాధికారుల అలసత్వం కారణంగా సచివాలయ ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు లేకపోవటంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

ముంపు బాధితులను ఆదుకోవాలి

నంబుల పూలకుంట : గాలివీడు మండలంలో నిర్మించిన వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా భూములు ముంపునకు గురైన మండలంలోని అలుకుంటా వారి పల్లి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం బాధిత రైతులతో కలసి రైతుసంఘం నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో సమ ర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రాజెక్టు వల్ల మండలంలోని ఆలకుంటవారిపల్లి రైతులకు చెందిన దాదాపు 20 ఎకరాల భూమి ముంపునకు గురైందన్నారు. అధికారులు పరిశీలించి ముంపు బాధితులకు పరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్నపరెడ్డి, వెంకట్రాం ఒడ్డి, అప్పారెడ్డి, చిన్న మల్లెడ్డి, రమణయ్య రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న బాధిత రైతులు, నాయకులు

ఎస్ఎంలతో మర్యాదగా వ్యవహరించాలి

పుట్టపర్తి రూరల్ : కొత్త చెరువులో వీడియో కాన్ఫరెన్స్ హాజరైన ఎఎన్ఎంల పట్ల ఎంపిడిఒ సిద్దారెడ్డి చులకనగా, దురుసుగా ప్రవర్తించడం పట్ల ఎఎన్ఎంల అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఖండించారు. అనంతరం ఆమె జిల్లా నాయకులతో కలిసి కలెక్టర్ బసంత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఎన్ఎం అంటే గ్రామాల్లో తిరిగి మందులిచ్చేవారన్న చులకన భావం కొనసాగడం విచారకరమని అన్నారు. ఎంపిడిఒ సిద్దారెడ్డి సిద్దారెడ్డి తీరును నిరసిస్తూ డాక్టర్ సునీల్‌తో పాటు జిల్లా నాయకులు కలెక్టర్‌కు కలిశారు.

కరాటేతో శారీరక దృఢత్వం

కదిరి టౌన్ : కరాటే సాధనతో శారీరక దృఢత్వం పెంపొందుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కదిరి బాయ్స్ హై స్కూల్ లో కియో జపాన్ షాటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో మాస్టర్ అక్బర్ అలీ నిర్వహించిన కరాటేబెల్ట్ పరీక్షలు జరిగాయి. పంచస్ కిక్స్ బ్లాకింగ్స్ , సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, నాంచాక్ రొటేషన్, టైల్స్ బ్రేకింగ్ కథస్ తదితర వాటిని విద్యార్థులు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎల్లో బెల్ట్ సనత్ సోగంద్ , గ్రీన్ బెల్ట్ ఆఫసా శైలజ, రామ్ చరణ్, దీక్షిత్, నవాజ్ సాధించారు. పర్పుల్ బెల్ట్ నాజీష్ సాధించగా, బ్రౌన్ బెల్ట్ షోహెబ్ సాధించాడు. వీరందరికీ కందికుంట నివాసంలో ఆయన చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ కరాటే సాధనతో శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు పాల్గొని విజయాలు సాధించాలని పిల్లలకు సూచించారు. ఈసందర్భంగా మాస్టర్ అక్బర్ అలీని అభినందించారు ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు రియాజ్ అలీ ఖాన్, వసుంధర, మొహమ్మద్ రఫీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులతో 'కందికుంట'

ప్రజా శ్రేయస్సే వైసిపి లక్ష్యం

కదిరి టౌన్ : ప్రజాశ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 23 వ వార్డు కౌన్సిలర్ శాన్వాస్ ఆధ్వర్యంలో కొలిమి బజార్, లావర్ హౌస్ వీధి, మదర్ వీధి, తదితర కాలనీల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, మున్సిపల్ చైర్పర్సన్ పరికి నజీమున్నీసాసాదిక్, మున్సిపల్ కమిషనర్ హరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు రాజశేఖర్ రెడ్డి, కొమ్ము గంగాదేవి శంకర్, ఎస్ఎండి ఇస్మాయిల్, కౌన్సిలర్లు ఇస్మాయిల్, ఖాసీంతో పాటు పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిగి : జగన్మోహన్ రెడ్డి పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే శంకర్నారాయణ తెలిపారు. సోమవారం పరిగి మండలంలోని శ్రీరంగరాజులపల్లి పాపిరెడ్డి పల్లి ముళ్ళమోతకుపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రజాసంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సౌజన్య లక్ష్మి, సరస్వతి, విజయభారతి, లక్ష్మీదేవితో పాటు మండల నాయకులు మాలక్ష్మ, వేదవతి, నరసింహారెడ్డి, ప్రభాకర్, డివి రమణ, శ్రీనివాసులు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, తదితరులు